



# రెండుసార్లు కొనబడిన భూమి

## డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో

అది ఆఫ్రికాలోని సెవెంత్-డే అడ్వెంటిస్ట్ విశ్వవిద్యాలయానికి ఒక చీకటి రోజు.

మార్చి 18, 2001న, సాయుధ పోరాట యోధులు కొందరు డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగోలోని లుబెరోలో ఉన్న "లుకాంగా ఎడ్వెంటిస్ట్ విశ్వవిద్యాలయం" క్యాంపస్‌లోనికి ప్రవేశించారు. ఈ చొరబాటుదారులు మై-మై గ్రూపుకు చెందినవారు. వీరు దేశంలోని కొంత భాగాన్ని స్వాధీనం చేసుకున్న సైనిక నాయకులు , గ్రామ పెద్దలు మరియు సాంప్రదాయ గిరిజన పెద్దల నేతృత్వంలోని ప్రజా సైన్యం (మిలీషియా).

మై-మై అనే పేరు నీరు, మజీ అనే స్వాహిలి పదం నుండి వచ్చింది. మిలిషియా సభ్యులు బుల్లెట్ల నుండి తమను తాము రక్షించుకోవడానికి తమపై తాము నీటిని చల్లుకునేవారు.

మై-మై పోరాట యోధులు లుకాంగాలోని అడ్వెంటిస్ట్ విశ్వవిద్యాలయంలో సిబ్బందిపై మరియు విద్యార్థులపై దాడి చేశారు. వారు ముగ్గురు విద్యార్థులను బంధించి, ఇతర పోరాట యోధులు వేచి ఉన్న "న్యారుసుంజు" అనే కొండపైకి వారిని నడిపించారు. విశ్వవిద్యాలయం తన భూమిని చట్టవిరుద్ధంగా ఆక్రమించుకుందని ఆరోపిస్తూ వారు విద్యార్థులను విచారించారు.

1999లో విశ్వవిద్యాలయం కేవలం మూడు సంవత్సరాల క్రితం స్థాపించబడినప్పటికీ, అడ్వెంటిస్ట్ చర్చి ఆ భూమిని కొన్ని దశాబ్దాలుగా కలిగి ఉన్నది. జైర్ యూనియన్ 1965లో అక్కడ "ఇన్‌స్టిట్యూట్ ఎడ్వెంటిస్ట్ డి లుకాంగా" అనే సహ-విద్యా సంస్థను స్థాపించింది మరియు గత 36 సంవత్సరాలుగా విద్యార్థులు అక్కడ చదువుతున్నారు.

విద్యార్థులను విచారణలు చేస్తుండగా , మై-మై యోధులలో ఒకరు వారిని కాల్చివేస్తానని బెదిరించారు. అప్పుడు మై-మై పోరాట యోధుల మధ్య తీవ్రమైన చర్చ జరిగింది మరియు గందరగోళం చెలరేగింది. గందరగోళం మధ్య, ఆకాశం తెరుచుకొని భారీ వర్షం కురిసింది.

నీటి తుంపరలు తమను బుల్లెట్ల నుండి కాపాడుతుందని నమ్మే మై-మై

పోరాట యోధులు , కుండపోత వర్షంలో నిలబడలేక వారు చెల్లాచెదురయ్యారు. ముగ్గురు విద్యార్థులు అక్కడి నుండి తప్పించుకున్నారు. ఈ రోజు వరకు, ఆ విద్యార్థుల ప్రాణాలను కాపాడటానికి వర్షం పంపినందుకు చాలా మంది దేవుడిని స్తుతిస్తారు.

కానీ కథ ఇంతటితో ముగియలేదు.

మార్చి 18 నాటి సంఘటనలు మరియు భూమి గురించిన వాదనలు, ఎడ్వెంటిస్ట్ విశ్వవిద్యాలయం తమ భూమిని చట్టవిరుద్ధంగా ఆక్రమించుకుందని వాదించడానికి మాజీ భూ అధిపతుల కుటుంబాలను ప్రేరేపించాయి. పెరుగుతున్న వివాదాల తీవ్రతను తగ్గించడానికి, విశ్వవిద్యాలయం చర్యలు తీసుకుంది. మే 2001లో, కొండవాలు సంఘటన జరిగిన రెండు నెలల తర్వాత, సెవెంత్-డే ఎడ్వెంటిస్ట్ చర్చి ఆ మాజీ భూ అధిపతుల కుటుంబాలకు భూమికి రెండవసారి డబ్బు చెల్లించడానికి అంగీకరించింది.

శాంతిని పునరుద్ధరించిన ఒప్పందం ప్రకారం, చర్చి ఒకే ఆస్తికి రెండుసార్లు డబ్బు చెల్లించింది. భూమి రెండుసార్లు దానికి చెందినదని చెప్పవచ్చు.

మానవులు రెండుసార్లు తనకు చెందినవారని కూడా దేవుడు చెప్పగలడు. ఆయన మానవులను సృష్టించాడు మరియు ఆయన మానవులను విమోచించాడు. మొదటి కొరింథీయులు 6:20 ఇలా చెబుతోంది, "ఎందుకంటే మీరు ధరకు కొనబడ్డారు; కాబట్టి మీ శరీరంలో మరియు మీ ఆత్మలో దేవునిని మహిమపరచండి, అవి దేవునివి" (NKJV).

విశ్వవిద్యాలయం భూమి గురించి, "నువ్వు రెండుసార్లు నాది " అని చెప్పగలిగినట్లే, దేవుడు మన గురించి, "నువ్వు రెండుసార్లు నాది " అని చెప్పగలడు.

ఈ త్రిమాసముయొక్క 13వ సబ్బాతు సమర్పణలకు తోడ్పడటం ద్వారా లుకాంగాలోని ఎడ్వెంటిస్ట్ విశ్వవిద్యాలయం కథలో మీరు కూడా భాగం అవ్వండి, దీనిని క్వార్టర్లీ మిషన్ ప్రాజెక్ట్ సమర్పణ అని కూడా పిలుస్తారు. ప్రస్తుతం, నర్సింగ్ పాఠశాల విద్యార్థులు విశ్వవిద్యాలయ క్లినిక్ యొక్క చిన్న ప్రయోగశాలను తమ పరిశోధన కోసం ఉపయోగిస్తున్నారు. ఈ త్రిమాసము మీరు అందించే సహాయం విశ్వవిద్యాలయంలోని నర్సింగ్ స్కూల్ కోసం ఒక భవనాన్ని నిర్మించడంలో సహాయపడుతుంది, దీనిలో జనరల్ నర్సింగ్, మిడ్వైఫరీ, ఇమేజింగ్, లాబొరేటరీ టెక్నిక్స్ మరియు పీడియాట్రిక్స్ అనే ఐదు అధ్యయన రంగాలకు పెద్ద ప్రయోగశాలలు ఉంటాయి. ఈ ముఖ్యమైన ప్రాజెక్టుకు ధారాళంగా మీరు కానుకలను సమర్పించినందుకు ధన్యవాదాలు.